"మధురమైన పిల్లలూ - మాయ యొక్క విఘ్నాలు జ్ఞానంలో కాదు, యోగంలో కలుగుతాయి, యోగము లేకుండా చదువు యొక్క ధారణ జరగదు, అందుకే ఎంత వీలైతే అంత యోగంలో ఉండే పురుషార్థము చేయండి"

ప్రశ్న:- బాబా పడిపోయిన పిల్లలను ఏ విధి ద్వారా పైకి ఎత్తుతారు?

జవాబు:- బాబా ఆ పిల్లలను క్లాస్ లో మహిమ చేస్తారు, బుజ్జగించి "ప్రేమను" ఇస్తారు, ధైర్యాన్ని ఇస్తారు. పిల్లలూ, మీరైతే చాలా మంచివారు. మీరు జ్ఞాన గంగగా అవ్వగలరు. మీరు విశ్వానికి యజమానిగా అయ్యేవారు. నేను మీకు ఉచితంగా రాజ్యాన్ని ఇచ్చేందుకు వచ్చాను. మరి మీరు ఎందుకు తీసుకోవడం లేదు? రాహు గ్రహణం పట్టిందా? మురళి చదవండి, యోగంలో ఉండండి, అప్పుడు గ్రహణము వదిలిపోతుంది. ఇలా ధైర్యాన్ని ఇవ్వడం ద్వారా పిల్లలు మళ్ళీ స్మృతి మరియు చదువులో నిమగ్నమవుతారు. ఈ విధి ద్వారా చాలామంది పిల్లల గ్రహచారం వదిలిపోతుంది.

గీతము:- దూరదేశంలో నివసించేవారు... (దూర్ దేశ్ కే రెహ్నే వాలా...)

ఓంశాంతి. భగవానువాచ - గీతలోని రెండు పదాలనే చెప్తారు, వాటిని వింటూ వస్తారు. భగవానువాచ, ఏమంటారు? పిల్లలూ, మన్మనాభవ. ఆ సంస్కృత పదాలనే చెప్తారు, వాటిని మీరు వింటూ వచ్చారు. కానీ దాని అర్థాన్ని ఎవరూ అర్థం చేసుకోరు. రావడంతోనే మన్మనాభవ అని అంటారు. శ్రీకృష్ణ భగవానువాచ అని ఒకవేళ అన్నట్లయితే, మరి పరమాత్మనైన నన్ను స్మృతి చేయండి అని శ్రీకృష్ణుడు అంటారా ఏమిటి? ఇదైతే అసత్యం అయినట్లు కదా. ఇక్కడ పరమపిత పరమాత్మ శివ సాలిగ్రామాలతో అంటారు, మన్మనాభవ, పరమాత్మనైన నన్ను స్మృతి చేయండి ఎందుకంటే ఇప్పుడు అందరూ మరణించనున్నారు. ఎవరైనా మరణించే పరిస్థితిలో ఉన్నప్పుడు గురువులు, సోదరులు-బంధువులు, రామా అనండి, కృష్ణ అనండి అని అంటారు లేక రాముడు, కృష్ణుడు, హనుమంతుడి యొక్క చిత్రాలను, గురువు మొదలైనవారి చిత్రాలను ఎదురుగా పెడతారు. ఇక్కడైతే మొత్తం మనుష్యమాత్రులందరూ మరణించనున్నారు. అందరూ వానప్రస్థావస్థలో ఉన్నారు. చిన్నా, పెద్దా అందరూ వాణి నుండి అతీతముగా పరంధామములోకి, సైలెన్స్ వరల్డ్ లోకి వెళ్ళాలి. దానిని నిరాకారీ ప్రపంచము అని కూడా అంటారు. అది ఆత్మలమైన మన ప్రపంచము. ఎప్పుడైతే ఇక్కడకు వస్తుందో, అప్పుడు ఆత్మ సాకారిగా అవుతుంది. అక్కడ వస్త్రము ఉండదు. ఇక్కడ వస్త్రాన్ని ధారణ చేసి పాత్రను అభినయిస్తుంది. ఇప్పుడు తండ్రి అంటారు, పిల్లలైన మిమ్మల్ని తిరిగి తీసుకువెళ్ళేందుకు వచ్చాను. నేను కాలుడికే కాలుడిని. అమృత్సర్ లో ఒక అకాల సింహాసనాన్ని కూడా పెట్టారు. అకాల్ అనగా వారిని కాలుడు కబళించలేడు. కాలుడికే కాలుడు అని అంటారు, నేను మిమ్మల్ని తిరిగి తీసుకువెళ్తాను. మీరు తిరిగి పాత్రను అభినయించేందుకు రావాలి. సృష్టి ఆదిలో మొదట ఎవరి పాత్ర నడిచింది? ఎందుకంటే ఈ సృష్టి వెరైటీ ధర్మాల వృక్షము. అందరూ నంబరువారుగా వస్తారు, మొదటిది దేవతా ధర్మము. ఇప్పుడు ఆ ధర్మం కనుమరుగైపోయింది, దాని జ్ఞానం కూడా లోపించింది. మరి అది శాస్త్రాల్లోకి ఎక్కడి నుండి వచ్చింది? ఏ సహజ రాజయోగము ద్వారా వారు దేవతలుగా అయ్యారో, అది కూడా మాయమైపోయింది. ఇకపోతే, ఈ గీత మొదలైనవి భక్తి యొక్క సామాగ్రి ఎందుకంటే ఈ జ్ఞానం మీకు ఇక్కడే లభిస్తుంది. మళ్ళీ దాని శాస్త్రము సత్య, త్రేతాయుగాలలో ఉండదు. అటువంటప్పుడు అది ద్వాపరములో ఎక్కడి నుండి వచ్చింది? అక్కడ మీ సత్యమైన గీత మొదలైనవేవీ ఉండవు. అక్కడ డ్రామానుసారముగా తిరిగి అదే భక్తి మార్గం యొక్క గీత మొదలైనవి తయారుచేస్తారు. వారంటారు, ఇంతకుముందు సాధువులు, మహాత్ముల యొక్క బుద్ధి మంచిగా ఉండేది. కనుక వారు కూర్చుని ఈ శాస్త్రాలు మొదలైనవి తయారుచేసారు. డ్రామానుసారముగా అలా తయారవ్వాల్సిందే. ఆ సమయంలో నిజమైనది ఎక్కడి నుండి వస్తుంది. ఎలాగైతే గాంధీతోపాటు మోతీలాల్ మొదలైనవారి పాత్ర ఉంది. ఇప్పుడు ఒకవేళ వారి నాటకాన్ని తయారుచేసినట్లయితే వారు ఎక్కడి నుండి వస్తారు. వారి పాత్రలను కృత్రిమంగానే తయారుచేస్తారు. ఇప్పుడు బ్రహ్మ యొక్క స్థాపనా పాత్ర నడుస్తుంది. దేని స్థాపన? పిల్లలకు తెలుసు, దేవీ-దేవతా ధర్మం యొక్క స్థాపన సత్యయుగం కోసమే జరుగుతుంది, అందుకే తండ్రి అంటారు, నన్ను స్మృతి చేసినట్లయితే నా వద్దకు వచ్చేస్తారు. ఇక్కడ కూర్చున్నప్పుడు కూర్చుని టేపును వినాలి లేక మురళిని రిపీట్ చేయాలి లేక యోగంలో కూర్చోవాలి, తద్వారా వికర్మలు వినాశనమవుతాయి. రోజంతా పనిలో ఉంటారు. అక్కడ కష్టంగా యోగంలో ఉంటూ ఉంటారు. ఇందులో మాయ చాలా విఘ్నాలను కలిగిస్తుంది. మాయ జ్ఞానము నుండి పక్కకు తొలగించదు, యోగం నుండి తప్పిస్తుంది.

సంకల్ప-వికల్పాలు యోగంలో ఉండనివ్వవు. చదువులో ఇన్ని విఘ్నాలు కలగవు. అయితే, ఒకవేళ యోగంలో ఉండకపోతే చదువు యొక్క ధారణ జరగదు. జ్ఞానం కన్నా యోగం సహజము కూడా. మా బుద్ధిలో ఇన్ని పాయింట్లు కూర్చోవు అని వృద్ధ మాతలు అంటారు. అప్పుడు బాబా అంటారు, అచ్ఛా, నా స్మృతిలో ఉండండి.

తండ్రి, ఓ భక్తులారా అని అంటారు అందరూ భక్తులే. కానీ మీరు చాలా కాలం క్రితం విడిపోయి కలిసిన భక్తులు, మీరు పూర్తి అర్ధకల్పం భక్తి చేసారు. అందరూ అయితే పూర్తి భక్తిని చేయరు. రేపటి వరకు ఎవరైతే వస్తూ ఉంటారో, వారు అంత సమయమే భక్తి చేస్తారు. కానీ మీరే పూజ్యులుగా మరియు పూజారులుగా అవుతారు. అది కూడా పిల్లల ద్వారా తెలుస్తుంది. ఎవరైతే పిల్లలుగా అవుతారో, శ్రీమతముపై నడుస్తారో, వారు మన కులానికి చెందినవారని భావిస్తారు. మమ్మల్ని పరమాత్మ చదివిస్తున్నారని ఎవరికైతే పూర్తి నిశ్చయం ఉంటుందో, వారు సొంత పిల్లలు. సొంత పిల్లలు బలిహారమవుతారు, సవతి పిల్లలు బలిహారమవ్వరు. ఇందులో భయపడకూడదు. భక్తిలోనైతే బలిహారమవుతూ వచ్చారు, ఎంతో కొంత ఈశ్వరార్థము దానం చేస్తూ వచ్చారు. ఇది కూడా బలిహారమవ్వడము అయినట్లు. తిరిగి అంటారు, పరమాత్మ పుత్రుడిని ఇచ్చారు, ధనాన్ని ఇచ్చారు. కానీ మనుష్యులు దీని అర్థాన్ని తెలుసుకోరు. ఇప్పుడు మీకు తెలుసు, దీనిని కూడా తండ్రి భక్తికి రిటర్న్ గా అల్పకాలానికి ఇస్తూ వచ్చారు. సత్యయుగంలో ఈ విధంగా ఉండదు. మీరు భక్తిలో ఏదైతే చేస్తూ వచ్చారో, అది సత్యయుగంలో ఉండదు. దానం చేసేందుకు అక్కడ పేదవారు కూడా ఎవ్వరూ ఉండరు. ఏ శాస్త్రము ఉండదు, మందిరము ఉండదు. ఇదంతా భక్తి మార్గం యొక్క సామాగ్రి, అది సత్యయుగంలో ఉండదు. ఈ జ్ఞానం కూడా కనుమరుగైపోతుంది. అక్కడ ప్రారబ్ధం లభించేందుకు పురుషార్థమేమీ ఉండదు. మొత్తం ప్రారబ్ధం అంతా ఈ సమయం యొక్క పురుషార్థానికి సంబంధించినది. ఇస్లాములు, బౌద్ధుల యొక్క జ్ఞానమైతే పరంపరగా కొనసాగుతుంది ఎందుకంటే వారి స్థాపన తర్వాత వినాశనం జరగదు. కావున వారికి అంతా తెలిసి ఉంటుంది. కానీ మీ తర్వాత వినాశనం జరుగుతుంది, అప్పుడు అందులో అంతా సమాప్తమైపోతుంది. తిరిగి ద్వాపరములో అవే వేద శాస్త్రాలు మొదలైనవి వెలువడతాయి. ఇవన్నీ గీత యొక్క పిల్లలు. వాటన్నింటినీ ధర్మ శాస్త్రాలు అని అనరు, ఎందుకంటే దేని ద్వారానైతే ధర్మ స్థాపన జరుగుతుందో, దానినే ధర్మశాస్త్రము అని అంటారు. ఎలాగైతే క్రైస్తు యొక్క మహావాక్యాలను, ఇవి మెసెంజర్ యొక్క మహావాక్యాలు అని అంటారు. క్రైస్తును గాడ్ ఫాదర్ అని అనరు, వారిని భగవంతుని పుత్రునిగా భావిస్తారు. భగవంతుడు క్రిస్టియన్ ధర్మాన్ని స్థాపన చేసేందుకు పంపించారని అంటారు. కావున వారు తమ ధర్మాన్ని పాలన కూడా చేయాలి. సతో, రజో, తమోలలోకి రావలసిందే. తిరిగి ఎవ్వరూ వెళ్ళలేరు అన్న జ్ఞానం వారికి ఉండదు.

అచ్ఛా - బాబా అర్థం చేయించేవారు, వారైతే గీతను తయారుచేసారు, అది స్మృతిచిహ్నము, అది దేవతా ధర్మం యొక్క శాస్త్రము. కానీ దానిని అసత్యముగా తయారుచేసారు. సత్యమైతే పిండిలో ఉప్పు అంత ఉంది ఎందుకంటే వాటిని తర్వాత కూర్చుని తయారుచేసారు. సత్య, త్రేతాయుగాలలో ఎవ్వరికీ జ్ఞానం లేదు. సత్యయుగంలోని ఇన్ని బంగారం, వజ్రాల యొక్క మహళ్ళు ఎక్కడికి వెళ్ళిపోయాయి? ఎందుకు వెళ్ళిపోయాయి? ఇది వారేమైనా అర్థం చేసుకుంటారా. ద్వారక సముద్ర గర్భములోకి వెళ్ళిపోయిందని అంటారు. కానీ అది సముద్రములోకి వెళ్ళదు. భూకంపాలు మొదలైనవాటిలో అన్నీ సమాప్తమైపోతాయి. స్వర్గం యొక్క నామరూపాలు తిరిగి ఉండవు. ప్రారబ్ధాన్ని అనుభవించి అంతం చేసేసాక ఇక వాటి నామరూపాలు ఉండవు. అలాగే చరిత్రా ఉండదు. ఎలాగైతే మందిరాలను నిర్మిస్తారు, వాటికి చరిత్ర ఉంటుంది. పూజ ఎప్పటి నుండి ప్రారంభమయ్యింది? మహమ్మద్ గజనీ ఎప్పుడు వచ్చారు? భారత్ యొక్క ధనాన్ని ఎలా దోచుకున్నారు, ఈ జ్ఞానమంతా బుద్ధికి భోజనము వంటిది. కానీ యోగం సరిగ్గా లేకపోతే వినే సమయంలో సంతోషం ఉంటుంది కానీ అది నిలవదు, పవిత్రంగా లేకపోతే నిలవరు. ఇందులో ఎవరి వశము లేదు. ఇది శాస్త్రాల జ్ఞానం కాదు. వారు అన్నీ కంఠస్థము చేస్తారు. ఈ చదువు 21 జన్మల కోసము. అక్కడ తండ్రి సింహాసనంపై కూర్చుంటారు, కానీ అది కూడా ఇక్కడి సంపాదన యొక్క ప్రారబ్ధము. దేవతలు ఒకరికొకరు వారసత్వాన్ని ఇచ్చుకోరు, అందుకే నన్ను స్మృతి చేయండి అని తండ్రి అంటారు. మృత్యువు ఎదురుగా నిలబడి ఉంది. మీరు మమ్మా, బాబాలను ఫాలో చేయాలి. వారు సన్యాసులకు నామ మాత్రపు ఫాలోవర్స్ గా అవుతారు. అక్కడ గాడ్ గాడెస్ యొక్క రాజ్యం ఉంటుంది. యథా రాజా రాణి, భగవతి భగవాన్ తథా ప్రజా గా ఉంటారు, దీని కోసమే ఫాదర్ చదివిస్తున్నారు. అలాగని ఆశీర్వదిస్తారని కాదు. వారు చదివించడమే ఆశీర్వదించడము. మీరు ఆశీర్వదించినట్లయితే 100 మార్కులు లభించేస్తాయని టీచర్ తో అంటారా ఏమిటి. బాబా అయితే చదివిస్తారు, ఈ చదువు అందరి కోసము. క్రిస్టియన్ కావచ్చు, బౌద్ధులు కావచ్చు - సర్వ ధర్మాని... అని అంటారు. ఇవన్నీ దేహ ధర్మాలే కదా. వీటన్నింటినీ మరచి స్వయాన్ని ఆత్మగా నిశ్చయం చేసుకోండి అని అంటారు. ఆత్మలందరూ అమరులే. ఒక్క తండ్రి పిల్లలు కదా, అందుకే

అంటారు, దేహ ధర్మాలు ఏవైతే ఉన్నాయో, మామయ్య, పినతండ్రి అన్నవి వదిలి స్వయాన్ని కేవలం ఆత్మగా నిశ్చయం చేసుకోండి మరియు నన్ను స్మృతి చేయండి, దానితో వికర్మలు వినాశనమవుతాయి, ఇంకే మార్గము లేదు, దీనిని యోగాగ్ని అని అంటారు.

బాబా ఉత్తరాలలోనైతే చిట్ చాట్ ఉంటుంది, మధుబన్ లో రాత్రికి దానిని వినిపించడం జరుగుతుంది. మధుబన్ లో బాబా నవ్విస్తారు కూడా, ఉత్సాహాన్ని కూడా ఇప్పిస్తారు, నీవు చాలా మంచిదానివి, జ్ఞాన గంగగా అవ్వగలవు అని అంటారు. టెలిఫోన్ ఆఫీసులో ఉద్యోగం చేస్తున్నారా? నీవైతే మహారాణిగా అవ్వనున్నావు. పడిపోయేవారిని కూడా పైకి ఎత్తుతారు. బాబా అంటారు, చాలామందికి రాహు గ్రహణం పడుతుందని నాకు తెలుసు. సమాచారం వస్తే బాబా వారిని పైకి ఎత్తుతారు. ఉచితముగా రాజ్యాన్ని ఇవ్వడానికి వచ్చాను, మరి మీకేమయ్యింది! రాహు గ్రహణం పట్టి ఉంది. యోగంలో ఉండండి, మురళీ వినండి అని ఇటువంటి ఉత్తరాలు రాయవలసి ఉంటుంది. చాలా రకాల ఉత్తరాలు వస్తాయి. ఎవరికైనా ఎవరిపైనైనా మనసు కలిగితే - అచ్ఛా, మనం పరస్పరంలో గాంధర్వ వివాహం చేసుకుందాము, నేను నిన్ను రక్షిస్తాను, బంధనం నుండి విడిపిస్తాను అని పరస్పరంలో ప్లాన్ తయారుచేసుకుంటారు. బాబా అంటారు, నీవు ఎలా రక్షించగలవు? మొదట నీవు మాయ నుండి సురక్షితముగా ఉన్నావా? బాబా నుండి సలహా తీసుకున్నావా? శ్రీమతం తీసుకోలేదు కానీ పరస్పరంలో నిశ్చితార్థం యొక్క విషయాలను మాట్లాడుతూ ఉంటారు! శవం వంటివారా, మాయ ఈడ్చుకుంటూ తీసుకువెళ్ళిపోతుంది. సూక్ష్మంగా మనసు కలిగితే, ఇలాంటి-ఇలాంటి విషయాలు మాట్లాడుతారు. బాబా అర్థం చేసుకుంటారు, వీరు పాతాళంలోకి వెళ్తున్నారు. నిశ్చితార్థం అయితే తల్లిదండ్రులు చేస్తారు, మూర్ఖులైన మీరు ఎవ్వరికీ తెలియకుండా పరస్పరంలోనే నిశ్చితార్థం చేసుకుంటున్నారు - ఇలాంటి-ఇలాంటి విఘ్నాలు వస్తాయని మీకు తెలియదు. బెల్లానికి తెలుసు, బెల్లం సంచికి తెలుసు. బాబాకైతే పిల్లలందరి గురించి తెలుసు, ఎవరైనా అడగవచ్చు - బాబా, నేను సొంత పిల్లవాడినా లేక సవతి పిల్లవాడినా! ఇప్పుడు శరీరం వదిలివోతే ఏం పదవి లభిస్తుంది? శరీరముపై ఎవ్వరికీ భరోసా లేదు. స్టీమరు మునిగిపోతే, ఏరోప్లేన్ పడిపోతే, అప్పుడు ఏం గతి పడుతుంది! మృత్యువు అయితే అందరి శిరస్సుపైన నిలిచి ఉంది, అందుకే ఈ రోజు పనిని రేపటి కోసం ఉంచకూడదు. లేదంటే ధర్మరాజపురిలో సాక్షాత్కారమవుతుంది. చూడండి, రేపు-రేపు అని అంటూ మృత్యువు కబళించేసింది. శ్రీమతముపై నడవకపోతే రాజ్య పదవిని పోగొట్టుకుంటారు. కొంచెం విన్నవారైనా కూడా స్వర్గంలోకి వచ్చేస్తారు. మళ్ళీ ఎవరు ఎంతగా స్థాపనలో సహాయం చేస్తారో, అంతగా పదవిని పొందుతారు. ఎలాగైతే గాంధీజీకి సహాయం చేసారు, ఎంతమంది జైలుకు వెళ్ళారు, ఎంతమంది మరణించారు, రిటర్న్ లో ఏం లభించింది? ఎవరో షావుకారైన కాంగ్రెస్ వారి వద్దకు వెళ్ళి జన్మ తీసుకుని ఉంటారు. ఇప్పుడు ఎంత కొద్ది సమయం మిగిలి ఉంది. మరి వారికి ఏం సుఖం లభించింది? జ్ఞానం విని వెళ్ళిపోతే అది వ్యర్థమవ్వదు. ఇక్కడ దేని నుండి విడిపించడము జరగదు. వారు వికారాల కోసం విసిగించారు, కావున తప్పనిసరి పరిస్థితిలో వారిని విడిచిపెట్టవలసి వచ్చింది. లేదంటే ఏం చేయాలి! కావుననే తండ్రి శరణు ఇవ్వవలసి వచ్చింది. అటువంటివారు ఇప్పటివరకు కూడా ఇంకా శరణు తీసుకుంటూనే ఉంటారు, ఇందులో ఎత్తుకొచ్చే విషయమైతే లేదు. డ్రామానుసారముగా గోశాల తయారవ్వవలసి ఉంది. అందరూ పిల్లలే, కానీ వారు గోశాల అన్న పేరును పెట్టారు. కృష్ణుడు నదిని దాటారని అంటారు, మరి గోవులు కూడా దాటి ఉంటాయి. అదంతా ఈ సమయం యొక్క విషయము. ఈ విషయాలన్నింటికన్నా ముందు జ్ఞానం తీసుకోండి మరియు తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకోండి. వ్యాపారమైతే చేసుకోండి, దానితోపాటు ఈ రెండవ కోర్సును చేపట్టండి. విదేశాలలో ఉంటూ కూడా మురళీ తప్పకుండా చదవండి. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. దేహం యొక్క సంబంధాలను మరచి స్వయాన్ని కేవలం ఒక ఆత్మగా భావించాలి. తండ్రిపై పూర్తి-పూర్తిగా బలిహారమవ్వాలి, ఇందులో భయపడకూడదు.

2. ధర్మరాజు శిక్షల నుండి రక్షించుకునేందుకు ఈ రోజు పనిని రేపటిపై వదలకూడదు. చదువు ఆధారముగా తండ్రి నుండి ఆశీర్వాదాలు తీసుకుంటూ ఉండాలి.

వరదానము:- మనసు ద్వారా దృఢ ప్రతిజ్ఞ చేసి మన్మనాభవ మంత్రాన్ని యంత్రంగా చేసుకునే సదా శక్తిశాలి భవ

ఏ పిల్లలైతే సత్యమైన మనసుతో ప్రతిజ్ఞ చేస్తారో, వారి మనసు మన్మనాభవగా అయిపోతుంది మరియు ఈ మన్మనాభవ అనే మంత్రము ఎటువంటి పరిస్థితినైనా దాటడములో యంత్రంగా అవుతుంది. కానీ మనసులోకి, నేను ఇది చేయాల్సిందే అని రావాలి. ఈ సంకల్పమే ఉండాలి - తండ్రి ఏదైతే చెప్పారో అది జరిగేదే ఉంది, అందుకే ఏ ప్రతిజ్ఞనైనా మనసుతో చేయండి మరియు దృఢంగా చేయండి అప్పుడు శక్తిశాలిగా అవుతారు. పదే-పదే స్వయాన్ని చెక్ చేసుకోండి, ప్రతిజ్ఞ శక్తిశాలిగా ఉందా లేక పరీక్ష శక్తిశాలిగా ఉందా? పరీక్ష ప్రతిజ్ఞను బలహీనపరచకూడదు.

**స్లోగన్:-** ఎవరైతే స్వమానంలో ఉండే శ్రేష్ఠ ఆత్మలుగా ఉంటారో, వారికి అవమానము యొక్క ఫీలింగ్ రాదు.